కలబురగి జిల్లా గోపనపల్లిలో రిక్షాపై నీళ్లు మోసుకెళ్తున్న స్థానికులు

కర్ణాటకలోని గోపనపల్లిలో చేతిపంపు నుంచి నీళ్లు పట్టుకొంటున్న ప్రజలు

కరెంటు లేకపోవటంతో కర్ణాటకలోని రిబ్బనపల్లి గ్రామంలో గుడిసెపైనే సోలార్ ప్యానల్ ఏర్పాటుచేసుకొన్న ప్రజలు

# ఖర్గే ఊళ్లో తాగు నీళ్లేవి?

## కాంగ్రెస్ అధ్యక్షుడి సొంత జిల్లాలో కరెంట్ కష్టాలు

- ఉచిత కరెంటు ఇస్తామని ఉన్నదీ ఊడబీకిన కాంగ్రెస్
- తాగునీళ్లు కూడా గతిలేక పాత చేతిపంపుల పునరుద్ధరణ
- ఊరికి ఒకటోరెండో పంపులుంటే ఊరంతా అక్కడే
- పగటిపూట కరెంటును ఎప్పుడో మర్చిపోయిన కన్నడిగులు
- నల్లాలో నీళ్లొస్తే అమృతమేనంటున్న గ్రామీణ ప్రజలు
- ఐదు హామీలు దేవుడెరుగు.. గుక్కెడు నీళ్లివ్వాలని వేడుకోలు
- 'నమస్తే తెలంగాణ' బృందం పర్యటనలో విస్తుపోయే నిజాలు

పొద్దున్నే ముఖం కడుక్కోవాలంటే ఊరికి దూరంగా ఉన్న చెరువు దగ్గరికి పరుగెత్తాలి. బిందెడు నీళ్లు కావాలంటే ఊరి మధ్యలో ఉన్న తరాల నాటి చేతిపంపు ముందు వంతు వచ్చేవరకు వరుసలో నిల్చోవాలి. మొబైల్‌కు చార్జింగ్ పెట్టుకోవాలంటే పక్క రాష్ట్ర సరిహద్దులోని గ్రామానికి పరుగెత్తాలి. ఈ పరిస్థితి ఎక్కడో అడవుల్లోని ఆదివాసీ గూడేల్లో కాదు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సొంత ప్రాంతం కర్ణాటకలోని కలబురగి జిల్లాలోని గ్రామాల దుస్థితి ఇది. అన్నట్టు ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్న విషయం తెలుసుకదా! నాలుగు నెలల క్రితం వరకు ఈ గ్రామాల్లో తాగు నీరు తెచ్చుకొనేందుకు కాసేపైనా బోర్లు పోసేవి. కాంగ్రెస్ ఉచిత కరెంటు ఇస్తామని చెప్పగానే ప్రజలు ఓట్లేసి గెలిపించారు. అంతే.. వారి పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది. ఫోన్లు చార్జింగ్ పెట్టుకోవటానికి కూడా తెలంగాణ పల్లెలకు పరుగెత్తాల్సిన దుస్థితి ఏర్పడింది. కానీ, మల్లికార్జున ఖర్గే మాత్రం తెలంగాణలో కాంగ్రెస్ రాజ్యం స్థాపిస్తామంటూ ఎన్నికల ప్రచారానికొస్తున్నారు. అవును మరి.. కాంగ్రెస్ రాజ్యం అంటే కర్ణాటకలాగే ఉంటది..

పరిశీలించేందుకు 'నమస్తే తెలంగాణ' పలు గ్రామాల్లో పర్యటించింది. తెలంగాణ సరిహద్దుల్లో ఉండే పలు గ్రామాల ప్రజలను పలుకరించగా.. వారు తమ కష్టాలను ఏకరువు పెట్టారు. పగటి పూట అసలు కరెంట్ ఉండటం లేదని, రాత్రిపూట ఎప్పుడు వస్తుందో, ఎంతసేపు ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. నల్లాలో నీళ్లు వస్తాయన్న మాటే మరిచిపోయామంటున్నారు. ఎప్పుడో తాతల నాడు గ్రామాల్లో వేసిన చేతిపంపులను మళ్లీ బాగుచేయించుకొని మంచినీటి కోసం వాడుకొంటున్నారు. అవి కూడా ఊరికి ఒకటి రెండు మాత్రమే ఉండటంతో నీళ్లు పట్టుకొనేందుకు గంటలకు గంటలు వరుసలో నిలబడాల్సి వస్తున్నదని చెప్తున్నారు. ఆ బోర్లు కూడా అడుగంటడంతో నీళ్ల కోసం రెక్కలు అరిగిలా కష్టపడితే కానీ బిందెడు నీళ్లు రావటంలేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అందరూ ఆ చేతి పంపుల వద్దనే నీటి కోసం పడిగాపులు పడుతున్నారు.

### కర్ణాటక కరెంటు.. అంతా మాయ

కర్ణాటక పల్లెల్లో కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉన్నది. ఏ అర్ధరాత్రో కరెంట్ వచ్చినా సింగిల్ ఫేజ్ మాత్రమే వదులుతున్నారు. దీంతో మోటర్లు పని చేయడం లేదు. లో ఓల్టేజీ వల్ల ఇంట్లో ఉండే బల్బులు కూడా గుడ్డి దీపాల్లా మినుకుమినుకు మంటుంటే, ఇక మోటర్లు ఎక్కడ పనిచేస్తాయని సేడం తాలుకా గోపనపల్లి గ్రామస్థుడు భీంసేనప్ప వాపోయారు. అదే గ్రామానికి చెందిన వృద్ధురాలు హలిమా మాట్లాడుతూ, 'నల్లా నీళ్లు మాటే మరిచిపోయాం. కరెంట్ సరిగా రాక, వచ్చినా డిమ్ కరెంట్ వల్ల(లో ఓల్టేజీ) నల్లా నీళ్లు చిన్న పిల్లాడు మూత్రం పోసినట్టు వస్తున్నాయి. గంటకి కూడా బిందె నిండదు' అని వివరించారు. ఉచితంగా కరెంట్ ఇస్తామని చెప్పి ఉన్న కరెంట్ కూడా పీకేశారని గోపనపల్లికి చెందిన అమృతప్ప అవేదన వ్యక్తంచేశారు. 'ఊర్లో ఉన్న ఒకేఒక్క చేతిపంపు వద్ద తాగేందుకు రెండు బిందెల నీళ్లు తెచ్చుకొంటున్నాం. ఇంట్లో వాడుకకు చెరువు నుంచి తెచ్చుకొంటున్నాం' అని తెలిపారు. 'ఉచిత కరెంట్ లేకున్నా పాయే, కనీసం తాగే నీళ్లకన్నా కరెంట్ ఇస్తే బాగుండు' అని నర్సమ్మ వాపోయారు. మా పిల్లలు సైకిళ్లకు బిందెలు కట్టుకొని దగ్గర్లోని తెలంగాణ పల్లెలకు వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకుంటున్నారని తెలంగాణ సరిహద్దులోని రిబ్బనపల్లికి చెందిన యాడికే భీమమ్మ వివరించారు.

### నీటి సమస్యతో అల్లాడుతున్నాం

కలబురిగి (గుల్బర్గా) జిల్లా సేడం నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్‌కు చెందిన శ్రవణ ప్రకాశ్ పాటిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయన ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా కూడా ఉన్నారు. ఇదే తాలుకాలోని గోపనపల్లి గ్రామ జనాభా మూడు వందలు ఉంటుంది. నెలన్నరగా విద్యుత్తు సరిగా రాక మంచి నీటి సమస్యతో అల్లాడిపోతున్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోయారు. పగలు కరెంట్ లేక పోవటంతో తాతల కాలంలో వేసిన చేతి పంపే దిక్కయిందని చెప్పారు.

### కర్ణాటక నుంచి నమస్తే తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి వెల్జాల చంద్రశేఖర్:

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపిస్తున్నది. ఆ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారెంటీలను నమ్మి ప్రజలు ఆగమైపోయారు. ఇప్పుడు ఎవరిని కదిలించినా కాంగ్రెస్‌ను గెలిపించి తప్పు చేశామని బాధపడుతున్నారు. గ్యారెంటీల మాట దేవుడెరుగు.. గొంతు తడుపుకోవడానికి గుక్కెడు నీళ్లు కూడా దొరకటం లేదని వాపోతున్నారు. కరెంటు లేక మోటర్లు పడావుపడి నరకయాతన అనుభవిస్తున్నామని చెప్తున్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రకటించిన నేపథ్యంలో.. ఆ పార్టీ కర్ణాటకలో ఇచ్చిన ఐదు గ్యారెంటీలు ఎలా అమలవుతున్నాయో పరిశీలించేందుకు 'నమస్తే తెలంగాణ' పలు గ్రామాల్లో పర్యటించింది. తెలంగాణ సరిహద్దుల్లో ఉండే పలు గ్రామాల ప్రజలను పలుకరించగా.. వారు తమ కష్టాలను ఏకరువు పెట్టారు. పగటి పూట అసలు కరెంట్ ఉండటం లేదని, రాత్రిపూట ఎప్పుడు వస్తుందో, ఎంతసేపు ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. నల్లాలో నీళ్లు వస్తాయన్న మాటే మరిచిపోయామంటున్నారు. ఎప్పుడో తాతల నాడు గ్రామాల్లో వేసిన చేతిపంపులను మళ్లీ బాగుచేయించుకొని మంచినీటి కోసం వాడుకొంటున్నారు. అవి కూడా ఊరికి ఒకటి రెండు మాత్రమే ఉండటంతో నీళ్లు పట్టుకొనేందుకు గంటలకు గంటలు వరుసలో నిలబడాల్సి వస్తున్నదని చెప్తున్నారు. ఆ బోర్లు కూడా అడుగంటడంతో నీళ్ల కోసం రెక్కలు అరిగిలా కష్టపడితే కానీ బిందెడు నీళ్లు రావటంలేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అందరూ ఆ చేతి పంపుల వద్దనే నీటి కోసం పడిగాపులు పడుతున్నారు.

### కర్ణాటక కరెంటు.. అంతా మాయ

కర్ణాటక పల్లెల్లో కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉన్నది. ఏ అర్ధరాత్రో కరెంట్ వచ్చినా సింగిల్ ఫేజ్ మాత్రమే వదులుతున్నారు. దీంతో మోటర్లు పని చేయడం లేదు. లో ఓల్టేజీ వల్ల ఇంట్లో ఉండే బల్బులు కూడా గుడ్డి దీపాల్లా మినుకుమినుకు మంటుంటే, ఇక మోటర్లు ఎక్కడ పనిచేస్తాయని సేడం తాలుకా గోపనపల్లి గ్రామస్థుడు భీంసేనప్ప వాపోయారు. అదే గ్రామానికి చెందిన వృద్ధురాలు హలిమా మాట్లాడుతూ, 'నల్లా నీళ్లు మాటే మరిచిపోయాం. కరెంట్ సరిగా రాక, వచ్చినా డిమ్ కరెంట్ వల్ల(లో ఓల్టేజీ) నల్లా నీళ్లు చిన్న పిల్లాడు మూత్రం పోసినట్టు వస్తున్నాయి. గంటకి కూడా బిందె నిండదు' అని వివరించారు. ఉచితంగా కరెంట్ ఇస్తామని చెప్పి ఉన్న కరెంట్ కూడా పీకేశారని గోపనపల్లికి చెందిన అమృతప్ప అవేదన వ్యక్తంచేశారు. 'ఊర్లో ఉన్న ఒకేఒక్క చేతిపంపు వద్ద తాగేందుకు రెండు బిందెల నీళ్లు తెచ్చుకొంటున్నాం. ఇంట్లో వాడుకకు చెరువు నుంచి తెచ్చుకొంటున్నాం' అని తెలిపారు. 'ఉచిత కరెంట్ లేకున్నా పాయే, కనీసం తాగే నీళ్లకన్నా కరెంట్ ఇస్తే బాగుండు' అని నర్సమ్మ వాపోయారు. మా పిల్లలు సైకిళ్లకు బిందెలు కట్టుకొని దగ్గర్లోని తెలంగాణ పల్లెలకు వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకుంటున్నారని తెలంగాణ సరిహద్దులోని రిబ్బనపల్లికి చెందిన యాడికే భీమమ్మ వివరించారు.

### నీటి సమస్యతో అల్లాడుతున్నాం

కలబురిగి (గుల్బర్గా) జిల్లా సేడం నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్‌కు చెందిన శ్రవణ ప్రకాశ్ పాటిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయన ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా కూడా ఉన్నారు. ఇదే తాలుకాలోని గోపనపల్లి గ్రామ జనాభా మూడు వందలు ఉంటుంది. నెలన్నరగా విద్యుత్తు సరిగా రాక మంచి నీటి సమస్యతో అల్లాడిపోతున్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోయారు. పగలు కరెంట్ లేక పోవటంతో తాతల కాలంలో వేసిన చేతి పంపే దిక్కయిందని చెప్పారు.

### తెలంగాణలో ఉన్నట్టు మా దగ్గర లేదు

తెలంగాణలో ఉన్నట్టు, అక్కడి ప్రజలకు అన్ని మౌలిక సౌకర్యాలు అందుతున్నట్టు తమ రాష్ట్రంలో లేదని రిబ్బనపల్లికి చెందిన సావిత్రమ్మ అనే యువతి తెలిపారు. మా అమ్మమ్మ వాళ్ల ఊరు తెలంగాణలోని కొడంగల్ దగ్గర కుదురుమల్ల అని వివరిస్తూ, 'మాకు సీఎం కేసీఆర్ అన్ని ఇస్తున్నారు.. మీకు ఏమీ లేదని ఎక్కిరిస్తారు' అంటూ వాపోయింది. 'అక్కడ నీళ్లు ఒక్కటే కాదు రైతులకు రైతుబంధు, పేదోళ్ల పెండ్లిండ్లకు పైసలు కూడా ఇస్తరంట' అని ఆశ్చర్యపోవడం విశేషం.

### ఫోన్ చార్జింగ్‌కు తెలంగాణ వెళ్లాల్సిందే

**కర్ణాటకలో కరెంటు సంక్షోభం తీవ్రతరం • పగటిపూట కానరాని కరెంటు జాడ**

*కర్ణాటక, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ):* కర్ణాటక కరెంటు సంక్షోభం తీవ్రస్థాయికి చేరింది. కాంగ్రెస్ సర్కారు అధికారం చేపట్టిన తర్వాత పల్లెల్లో పగటిపూట కరెంటు జాడ కనిపించటం లేదు. రాత్రిపూట ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో అర్థంకాని పరిస్థితి నెలకొన్నదని కన్నడిగులు ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం ఫోన్ చార్జింగ్ పెట్టుకోవటానికి కూడా కరెంటు ఉండటంలేదని అక్కడి పరిస్థితులు తెలుసుకోవటానికి వెళ్లిన 'నమస్తే తెలంగాణ' బృందంతో స్థానికులు తెలిపారు. కర్ణాటకలోని రిబ్బనపల్లి గ్రామం తెలంగాణ సరిహద్దు (కొడంగల్ నియోజకవర్గం) చెక్‌పోస్టు వద్ద ఉంటుంది. నెలన్నర నుంచి పగటిపూట కరెంటే రావడం లేదని అక్కడి పరిస్థితిని విద్యార్థులు 'నమస్తే తెలంగాణ'కు వివరించారు. ఒక విద్యార్థి ఇప్పుడే వస్తానంటూ తన స్నేహితులకు చెప్పి సైకిల్ ఎక్కాడు. ఎక్కడికి వెళ్తున్నావ్ అని అతన్ని అడిగితే, సెల్‌ఫోన్ చార్జింగ్ అయిపోయింది పెట్టుకొని వస్తానన్నాడు. కరెంటే లేనప్పుడు చార్జింగ్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తే, దూరంగా కనిపిస్తున్న ఊరిని చూపిస్తూ అక్కడ కరెంట్ ఉంటుందన్నాడు. అది కర్ణాటక సరిహద్దుకు ఆవల ఉన్న తెలంగాణలోని వికారాబాద్ జిల్లా కస్తూరిపల్లి. ఆ పిల్లలు చెప్పింది వినగానే ఒక్కసారిగా కరెంట్ లేని ఊర్లో షాక్ కొట్టినంత పనైంది. కర్ణాటక ప్రజలు ఎదుర్కొంటున్న కరెంట్ కష్టాల గురించి చెప్పడానికి ఈ ఉదంతం ఒక్కటి చాలు. ఇక్కడ తమ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపెట్టే ప్రయత్నం చేస్తూ తెలంగాణలో కర్ణాటక తరహా ఉచితాలను అందిస్తామని ప్రజలను మోసగించాలని చూస్తున్నదనే విమర్శలున్నాయి. కొసమెరుపు ఏంటంటే సేడం నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సొంత జిల్లా కలబురిగిలోనే ఉన్నది. ఆయన సొంత జిల్లాలోనే ఈ దుస్థితి ఉంటే, తెలంగాణలో ఆ పార్టీ ఏం ఒరుగబెడుతుందో చెప్పాల్సిన అవసరం లేదని మేధావులు అంటున్నారు.

## లోకం పోకడ

### మధుయాష్కీకి దూరం జరిగిన ముఖ్య నేతలు

ఎల్బీనగర్, అక్టోబర్ 28: ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌కు అప్పుడే కష్టాలు మొదలయ్యాయి. ఎల్బీనగర్ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన ముఖ్య నేతలంతా ఆయనకు దూరం జరిగారు. టికెట్ ప్రకటించిన తర్వాత తొలిసారి నియోజకవర్గంలో అడుగుపెట్టిన మధుయాష్కీకి వారంతా ముఖం చాటేశారు. శనివారం ఉదయం దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో మధుయాష్కీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నుండి టికెట్ ఆశించి భంగపడ్డ నాయకుల్లో ఒక్క లింగోజిగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి మాత్రమే హాజరవగా, మిగతా నేతలంతా అసంతృప్తితో రగిలిపోతున్నారు.

### చలికాలం

| | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| ఆదిలాబాద్ | 35.3°c | 13.7°c |
| రంగారెడ్డి | 36.6°c | 12.8°c |
| ఖమ్మం | 34.0°c | 23.0°c |
| నిజామాబాద్ | 33.1°c | 17.9°c |
| నల్లగొండ | 33.0°c | 22.0°c |
| మెదక్ | 32.9°c | 13.3°c |
| హైదరాబాద్ | 32.7°c | 18.2°c |
| మహబూబ్‌నగర్ | 32.0°c | 21.5°c |
| వరంగల్ | 32.0°c | 19.0°c |
| కరీంనగర్ | 32.0°c | 19.0°c |

### నిపుణ

విద్య, ఉద్యోగ సమాచారం

#### ఇర్కాన్‌లో...

**ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 23
- పోస్టులు: జేజీఎం, డీజీఎం, మేనేజర్, సైట్ సూపర్‌వైజర్
- విభాగాలు: ఎలక్ట్రికల్, ఎస్ అండ్ టీ తదితరాలు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: నవంబర్ 6 నుంచి 22 వరకు
- వెబ్‌సైట్: https://ircon.org

#### ఐఐఎస్‌టీలో...

**ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ టెక్నాలజీ(ఐఐఎస్‌టీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: జేఆర్ఎఫ్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 9
- వెబ్‌సైట్: https://www.iist.ac.in

#### ఎయిమ్స్‌లో...

**భోపాల్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 357
- పోస్టులు: వైర్‌మ్యాన్, ఫార్మసిస్ట్, ప్లంబర్, ఆపరేటర్, క్యాషియర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 20
- వెబ్‌సైట్: https://www.aiimsbhopal.edu.in

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- బయాలజీ (గ్రూప్స్, డీఎస్సీ), జీఎస్, ఐఐటీ నీట్ మ్యాథ్స్ మెటీరియరల్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

పరిగి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న కర్ణాటక రైతులు

# కోట్లాటల కాంగ్రెస్

## కోరి కష్టాలు తెచ్చుకోవద్దు!

- కర్ణాటకలో మేం పడుతున్న బాధలు చాలు
- నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ నిండా ముంచింది
- ఒక్క హామీ సక్రమంగా అమలవడం లేదు
- ప్రజల కోసం పనిచేసే పార్టీని ఎన్నుకోండి
- నారాయణఖేడ్, పరిగిలో కదం తొక్కిన కర్ణాటక రైతులు
- తెలంగాణ ప్రజలు మేలుకోవాలని పిలుపు

నారాయణఖేడ్/పరిగి, అక్టోబర్ 28: కర్ణాటకలో కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయిన రైతులు తెలంగాణ ప్రజలను జాగృతం చేస్తున్నారు. నమ్మి ఓటేసిన తమను కాంగ్రెస్ నట్టేట ముంచిందని, మీరు ఆ తప్పు చేయొద్దంటూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. కర్ణాటకలోకి కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఎలా మోసం చేసిందీ వివరిస్తూ ప్రజలను ఎక్కడికక్కడ అప్రమత్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్, వికారాబాద్ జిల్లా పరిగిలో కర్ణాటక రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. పొరుగు రాష్ట్రంలోని బండారం ఎక్కడ బయటపడిపోతుందోననే భయంతో కాంగ్రెస్ నేతలు వారిని అడ్డుకుని దాడులకు కూడా పాల్పడ్డారు.

### 'జనజాగృతి' పాదయాత్ర

కర్ణాటకలోని బీదర్‌కు చెందిన దాదాపు 200 మంది రైతులు, మహిళలు నారాయణఖేడ్‌లో జనజాగృతి పేరుతో పాదయాత్ర నిర్వహించి కర్ణాటకలో కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించారు. పట్టణంలోని మంగల్‌పేట నుంచి బయలుదేరిన పాదయాత్ర రాజీవ్‌చౌక్ మీదుగా బసవేశ్వరచౌక్ వరకు సాగింది. ప్లకార్డులు, ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘాల నాయకులు దేవరాజ్‌గౌడ, సంజీవ్‌కుమార్ టొళ్లే, పెనినగౌడ, సోమనాథ్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన ఐదు హామీలు ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమేనని పేర్కొన్నారు. వారిచ్చిన ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపించారు. 8 గంటల కరెంటు, 'గృహలక్ష్మి' పథకం, 10 కిలోల ఉచితబియ్యం హామీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, నిరుద్యోగ భృతి వంటివన్నీ అటకెక్కిపోయాయని మండిపడ్డారు. తెలంగాణ రైతులకు ఆ పరిస్థితి రావద్దన్న సదుద్దేశంతోనే జనజాగృతి యాత్ర నిర్వహించినట్టు తెలిపారు. నారాయణఖేడ్‌లో బీదర్ రైతులు నిర్వహించిన జనజాగృతి పాదయాత్ర మాజీ ఎమ్మెల్యే పీ కృష్ణారెడ్డి నివాసం వద్దకు రాగానే అక్కడే ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీవైపు దూసుకొచ్చి దాడికి దిగారు. రైతుల చేతుల్లోని ప్లకార్డులు, ఫ్లెక్సీలు లాక్కుని చింపివేశారు. దుర్భాషలాడుతూ బెదిరింపులకు దిగారు. వికారాబాద్ జిల్లా పరిగిలోనూ కర్ణాటక రైతులకు చేదు అనుభవం ఎదురైంది. పరిగిలోని కొడంగల్ క్రాస్‌రోడ్డు నుంచి మహాత్మాగాంధీ విగ్రహం వరకు రైతులు నిర్వహించిన ర్యాలీని కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. తమ నాయకుడి ర్యాలీ రోజునే మీరు ఎలా ర్యాలీ చేస్తారని ప్రశ్నించారు. ఆధార్‌కార్డులు చూపించాలని డిమాండ్ చేశారు. పోలీసుల జోక్యంతో అక్కడ వెనక్కి తగ్గినా గాంధీ విగ్రహం సమీపంలో మరోమారు అడ్డుకునే ప్రయత్నం చేశారు.

### ఐదేండ్లు తిప్పలు తప్పేలా లేవు

కాంగ్రెస్ మాటలు నమ్మి గెలిపించిన పాపానికి ప్రజలు మోసపోయారు. రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. చేసిన తప్పుకు ఐదేండ్లు కష్టాలు అనుభవించక తప్పదు. మాలా తెలంగాణ ప్రజలు మోసపోవద్దనే జనజాగృతి యాత్రతో ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. నారాయణఖేడ్ మా పొరుగు ప్రాంతమే కాబట్టి ఇక్కడి ప్రజలను చైతన్యం చేయడం బాధ్యతగా భావించి కాంగ్రెస్ మోసాలను ఇక్కడి ప్రజలకు తెలియజేస్తున్నాం.

- సంజీవ్‌కుమార్ టొళ్లే, కర్ణాటక

మొదటిపేజీ తరువాయి...

సందర్భంలోనూ అవే దృశ్యాలు కనిపిస్తున్నాయి.

### తిరుగుబాటు భేటీలు.. నిరసనలు

ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించి భంగపడిన సుభాష్‌రెడ్డి తీవ్ర మనస్థాపం చెందారు. ఎన్నో ఏండ్లుగా పార్టీకి సేవచేస్తే తనకు పార్టీ ద్రోహం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక వరంగల్ వెస్ట్ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ జంగా రాఘవరెడ్డి, మునుగోడులో పాల్వాయి స్రవంతి, చెలమల్ల కృష్ణారెడ్డి పార్టీపై తిరుగుబాటు ప్రకటించి, తమతమ అనుచరులతో సమావేశాలు నిర్వహించుకున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం టికెట్ ఆశించిన విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీ నాయకత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హుస్నాబాద్‌లో ప్రవీణ్‌రెడ్డి, పరకాలలో ఎంగల వెంకట్రామిరెడ్డి, కూకట్‌పల్లిలో గొట్టెముక్కల వెంగళ్‌రావు, ఎల్బీనగర్‌లో మల్‌రెడ్డి రాంరెడ్డి, ఆదిలాబాద్‌లో గండ్ర సుజాత, ఆసిఫాబాద్‌లో సరస్వతి, పాలేరులో మాధవిరెడ్డి, మక్తల్‌లో ఎర్ర శేఖర్, మహబూబాబాద్‌లో బలరాం నాయక్ వంటి నేతలు టికెట్ దక్కకపోవడంతో తిరుగుబాటు స్వరం వినిపిస్తున్నారు.

### రాజీనామాల పర్వం.. రెబల్‌గా రెడీ

ఎల్లారెడ్డి నియోజకవర్గం నేత సుభాష్‌రెడ్డి, కూకట్‌పల్లి నేత గొట్టెముక్కల వెంగళ్‌రావు, జూబ్లీహిల్స్ నేత విష్ణువర్ధన్‌రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేసినట్టు తెలిసింది. కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ చైర్మన్ షేక్ అబ్దుల్లా సొహైల్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. పరకాల నుంచి వెంకట్రామిరెడ్డి రెబల్‌గా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. వరంగల్ వెస్ట్ నుంచి జంగా రాఘవరెడ్డి కూడా రెబల్‌గా పోటీకి సిద్ధమయ్యారు. వనపర్తి అభ్యర్థి చిన్నారెడ్డిని మార్చాలని మేఘారెడ్డి అనుచరులు డిమాండ్ చేశారు. నర్సాపూర్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిని ఓడించేందుకు రెబల్‌గా పోటీ చేస్తామని నియోజకవర్గ ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్, పీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకుడు రవీందర్‌రెడ్డి ప్రకటించారు. దేవరకద్ర అభ్యర్థి మధుసూదన్‌రెడ్డిని సత్వరమే మార్చాలని పీసీసీ కార్యదర్శులు ప్రదీప్‌కుమార్‌గౌడ్, కొండ ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. నగేశ్‌రెడ్డి (నిజామాబాద్ రూరల్), ప్రవీణ్‌రెడ్డి (హుస్నాబాద్), సాజిద్‌ఖాన్ (ఆదిలాబాద్), సరస్వతి (ఆసిఫాబాద్), ప్రశాంత్‌కుమార్‌రెడ్డి (మక్తల్), ఎర్ర శేఖర్ (జడ్చర్ల), నాగం జనార్దన్‌రెడ్డి (నాగర్‌కర్నూల్), చలిమెల కృష్ణారెడ్డి (మునుగోడు), నాగి శేఖర్ (చొప్పదండి) తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థులకు పోటీగా బరిలో నిలవాలని భావిస్తున్నారు.

### రేవంత్ ఫ్లెక్సీలు, కాంగ్రెస్ జెండాలు కాల్చివేత

సుల్తాన్‌బజార్: జూబ్లీహిల్స్ టికెట్ ఆశించి భంగపడ్డ దివంగత నేత పీ జనార్దన్‌రెడ్డి కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు శనివారం గాంధీభవన్‌ను ముట్టడించారు. ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారటంతో గాంధీభవన్ సిబ్బంది ప్రధాన ద్వారాన్ని మూసివేశారు. మరింత ఆగ్రహానికి గురైన నిరసనకారులు, గాంధీభవన్ లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. రాళ్లు, ఇటుకలతో గాంధీభవన్‌పై దాడి చేశారు. అక్కడ ఉన్న రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలను చించేశారు. కాంగ్రెస్ జెండాలను తగులబెట్టారు.

### కాంగ్రెస్ అసంతృప్తుల నిరసనహోరు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 28: కాంగ్రెస్ టికెట్లు దక్కని ఆశావహులు, వారి అనుచరులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ శ్యాంనాయక్‌కు కేటాయించడంతో ఆ పార్టీ ఆశావహులు మర్సుకోల సరస్వతి, గణేశ్ రాథోడ్ శనివారం ఆసిఫాబాద్‌లో ధర్నా నిర్వహించారు. నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థ